# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.26.07.2025.

## అధికార లాంఛనాలతో పోలీసు డాగ్ 'లక్కీ'కు అంత్యక్రియలు

ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమిషనరేట్ నందు సుమారు 10 సంవత్సరాల పాటు స్నీపర్ డాగ్ గా విశేష సేవలంధించి, ఈ రోజు ది.**26.07.2025**వ తేదీన అనారోగ్య కారణాలతో పోలీసు డాగ్ 'లక్కీ (10 సం.)' తుదిశ్వాస విడిచింది. ఈ నేపధ్యంలో నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు పోలీసు డాగ్ 'లక్కీ మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి ఆదేశాల మేరకు మరణించిన లక్కీ భౌతికకాయానికి డి.సి.పి. శ్రీ ఎ.బి.టి.ఎస్.ఉదయరాణి ఐ.పి.ఎస్.గారు, అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారు, సి.ఎస్.డబ్ల్యూ డి.సి.పి. శ్రీ ఎస్.వి.డి.ప్రసాద్ గార్లు, ఎ.సి.పి. శ్రీ కృష్ణం రాజు గారు, శ్రీ ప్రేమ్ కుమార్ గార్లు, ఆర్.ఐ.లు, ఆర్.ఎస్.ఐ.లు ఇతర అధికారులు పోలీసు డాగ్ లక్కీ పార్థివ దేహానికి పూల మాలల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది.

పోలీస్ జాగిలం " లక్కీ " ఇది లాబ్రాడార్ రీట్రీవర్ జాతికి చెందినది. ఇది ది.**08.12.2015**వ తేదీన జన్మించింది. దీన్ని హైదరాబాదులోని ఐ.ఐ.టి.ఎ, ఐ.ఎస్.డబ్ల్యూ. శిక్షణ సెంటర్ నందు డాగ్ హ్యాండ్లర్ ఏ.ఆర్.హెచ్.సి-275, సి.హెచ్.డి.ప్రసాద్ ఆధ్వర్యంలో పేలుడు పదార్థాలను గుర్తించడంలో శిక్షణ పొందింది. నగరానికి ముఖ్య వ్యక్తులు విచ్చేసే సమయంలో వారి భద్రత కొరకు బాంబ్ స్క్వాడ్ మరియు డాగ్ స్క్వాడ్ చేపట్టే ముందస్తు భద్రత చర్యల్లో చురుకుగా పాల్గొని, ఎక్సప్లోజివ్స్ ను గుర్తించేందుకు తనిఖీలు నిర్వహించడం, 10 సంవత్సరాల పాటు లక్కీ తనదైన నైపుణ్యన్ని, చాతుర్యాన్ని ప్రదర్శించుట ద్వారా వివిధ బందోబస్తులలో మరియు ప్రముఖుల పర్యటనలలో ఎటువంటి సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా జరిగేందుకు ముఖ్య పాత్ర వహించిన లక్కీ ఈ రోజు ది.**26.07.2025**వ తేదీన అనారోగ్య కారణాల రీత్యా తుదిశ్వాస విడిచింది

★ ★ ★